**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 309 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 1 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




# దద్దరిల్లిన ఇస్ఫహాన్

- ఇరాన్‌లో అణుకేంద్రం, ఆయుధ నిల్వలున్న ప్రాంతంపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడిన అమెరికా
- కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ ప్రతి దాడి
- మరింత ఉగ్రరూపం దాల్చిన పశ్చిమాసియా
- శాంతి ప్రణాళిక రూపొందించిన చైనా, పాక్

పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ ప్రధాన అణుక్షేత్రాలున్న ఇస్ఫహాన్‌పై అమెరికా మంగళవారం భారీగా దాడులు చేసింది. దీంతో ఆకాశంలో భారీ అగ్నిగోళం కనిపించింది. ఇస్ఫహాన్‌లో ఆయుధ నిల్వలున్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్‌లతో అగ్రరాజ్యం దాడి చేసింది. దీంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. అటు పర్షియన్ గల్ఫ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడికి పాల్పడింది. తమకు సహకరించని దేశాలు సొంతంగా చమురు ఏర్పాట్లు

- మిగతా 2లో

# మా దగ్గర కొంటారా..? హర్మూజ్‌కు వెళ్తారా..?

## దేశాలకు ట్రంప్ వార్నింగ్



పశ్చిమాసియా ఘర్షణలతో హర్మూజ్‌లో తీవ్ర అంతరాయాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇంధన కొరతతో ఇబ్బంది పడుతున్న దేశాలతో పాటు ఈ యుద్ధంలో అగ్రరాజ్యం

- మిగతా 2లో



## కేరళలో లెఫ్ట్ కూటమి గెలుపొందాలని మోదీ కోరుకుంటున్నారు

- సీపీఐ(ఎం) సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో జతకట్టిందని ఆరోపణ
- కేరళలో శబరిమల బంగారం చోరీ గురించి మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్న
- కేరళ ముఖ్యమంత్రిని నరేంద్ర మోదీ నియంత్రిస్తున్నారన్న రాహుల్ గాంధీ

- మిగతా 2లో

# నేడు నెల్లూరు, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- వింజమూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ఒంటిమిట్టలో సీతారామ కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించనున్న చంద్రబాబు దంపతులు
- రాష్ట్రవ్యాప్తంగా 62.60 లక్షల మందికి ఏప్రిల్ నెల పింఛన్లు విడుదల
- రాత్రికి ఒంటిమిట్టలోనే బస చేయనున్న ముఖ్యమంత్రి



ముఖ్యమంత్రి చంద్రబాబు (ఏప్రిల్ 1) నెల్లూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఒకే రోజు రెండు విభిన్నమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఒకవైపు సంక్షేమానికి, మరోవైపు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదట నెల్లూరు జిల్లా వింజమూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో ముచ్చటిస్తారు.

- మిగతా 2లో



# ప్రగతి ప్రేరకంగా క్వాంటమ్ వ్యాలీ




**అమరావతిలో హార్డ్‌వేర్ తయారీ మన లక్ష్యం**

**క్వాంటమ్ అప్లికేషన్లతో రాష్ట్రానికి తొలి ప్రయోజనం**

**రౌండ్‌టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి క్వాంటమ్ వ్యాలీ (ఏక్యూవీ) దేశానికి ప్రగతి ప్రేరకంగా, నూతన దిశకు నిర్దేశకంగా మారుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ క్వాంటమ్ మిషన్ (ఎన్‌క్యూఎం) లక్ష్యాలను అందిపుచ్చుకుని తొలి క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేశామన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ రూపొందించిన మొదటి రాష్ట్రంగా ఇప్పటికే ప్రయాణం ప్రారంభించామని చెప్పారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ.. క్వాంటమ్ హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'రెండేళ్లలో దేశీయంగా క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి దిశగా కార్యాచరణ చేపట్టాలి. త్వరలో సిద్ధం కానున్న అమరావతి

- మిగతా 2లో



## ఇక మీరు కూడా మా శత్రువులే...

### అమెరికా టెక్ దిగ్గజ కంపెనీలకు ఇరాన్ వార్నింగ్!

- అమెరికన్ టెక్ కంపెనీలపై దాడులు చేస్తామన్న ఇరాన్
- మెటా, గూగుల్, ఆపిల్ సహా 15 సంస్థలు హిట్ లిస్ట్‌లో
- ఇజ్రాయెల్‌కు సాయం చేస్తున్నందునే ఈ నిర్ణయమన్న ఐఆర్‌జీసీ
- ఉద్యోగులు వెంటనే ఖాళీ చేయాలని తీవ్ర హెచ్చరిక

- మిగతా 2లో

## ఓపికగా వినే నాయకుడు ఉండడం మన అదృష్టం



- టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేశ్
- ప్రజలతో కలిసి వారి సమస్యలు పరిష్కరించాలని పార్టీ శ్రేణులకు సూచన
- పార్టీని ఒక వ్యవస్థలా బలోపేతం చేద్దామని పిలుపు
- వినే నాయకుడు చంద్రబాబు మనకు ఉండటం అదృష్టమన్న లోకేశ్
- క్లస్టర్ ఇంఛార్జ్‌లే పార్టీ భవిష్యత్ నాయకులని ఉద్ఘాటన

- మిగతా 2లో



## ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం

- గాంధీనగర్‌లో సమ్రాట్ సంప్రతి మ్యూజియంను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే సమాధానమని వ్యాఖ్య
- వేల ఏళ్ల నాటి జైన కళాఖండాలు, పురాణాలకు నిలయంగా మ్యూజియం
- ఇది కేవలం మ్యూజియం కాదు, సాంస్కృతిక ఆరాధన కేంద్రమన్న ప్రధాని

- మిగతా 2లో

## రైతులను ఇబ్బందిపెడితే సహించబోం

**రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి పేర్ని నాని**

మచిలీపట్నం: జిల్లా రెవెన్యూ యంత్రాంగం తీరుపై కృష్ణా జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెడితే సహించబోమని హెచ్చరించారు. బందరు ఆర్డీవో సాంబశివరావు, ఎమ్మార్వోల పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ

- మిగతా 2లో



## ఆ విషయంలో జగన్ క్రెడిట్‌ను ఎవరూ దొంగిలించలేరు

- కూటమి ప్రభుత్వ అభివృద్ధి క్రెడిట్‌ను జగన్ దొంగిలిస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపణ
- జగన్‌ది క్రిమినల్, దోపిడీ, విధ్వంసం క్రెడిట్ అని, చంద్రబాబుది అభివృద్ధి క్రెడిట్ అని వ్యాఖ్య
- సొంత బాబాయిని చంపిన వారిని జగన్ కాపాడుతున్నారని తీవ్ర విమర్శలు
- అమరావతి రాజధాని కేంద్రంగానే అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని స్పష్టీకరణ

- మిగతా 2లో



PEN SATTA
Telugu Daily

పెన్ సత్తా

బుధవారం 1 ఏప్రిల్ 2026

# ప్రగతి ప్రేరకంగా క్వాంటమ్ వ్యాలీ

-మొదటిపేజీ తరువాయి

క్వాంటమ్ వ్యాలీ నుంచి క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాలు, ఇతర హార్డ్‌వేర్ ఉత్పత్తులు, ఆల్గరిథమ్స్ రూపకల్పన చేపట్టాలి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటమ్ హబ్స్‌లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలి. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కల్పించడంతో పాటు హార్డ్‌వేర్, ఎకోసిస్టమ్ ఏర్పాటు చేయాలి' అని సీఎం నిర్దేశించారు. సమావేశానికి క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, రాష్ట్ర క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్‌డీవో, బార్క్‌తోపాటు దాదాపు 30 క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాల తయారీ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. క్యూబిట్ ఫోర్స్, క్యూబిట్స్, క్వాంటమ్ ఏఐ గ్లోబల్, క్యూపీఐ ఏఐ, ఆటోమియోనిక్స్, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ సత్యనారాయణ హాజరయ్యారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్‌గా పాల్గొన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ–క్వాంటమ్ హార్డ్‌వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై నిర్వహించిన

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో నేషనల్ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ డా.జేబీవీ రెడ్డి, సీడాక్ డైరెక్టర్ జనరల్ డా.మగేష్ యతిరాజన్, సీడాట్ సీఈవో డా.రాజ్‌కుమార్ ఉపాధ్యాయ

**నిర్దేశించిన లక్ష్యాలు**

బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్‌ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన.

అమరావతి క్వాంటమ్ కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయడం.

**యువతలో క్వాంటమ్ నైపుణ్యాలు పెంపొందించాలి**

మూడు దశాబ్దాల క్రితం ఐటీని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌గా అందిపుచ్చుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. 'క్వాంటమ్ టెక్నాలజీ అందిపుచ్చుకునేలా నిపుణులకు శిక్షణ ఇస్తున్నాం. వైసర్, ఐబీఎం వంటి సంస్థల సహకారంతో యువతకు క్వాంటమ్‌లో నైపుణ్యాలు పెంచుతున్నాం. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటాను సేకరించి, నిర్ణయాలు తీసుకోవాలి. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందించాల్సి ఉంది. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు అవుతోంది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటమ్ కంప్యూటింగ్‌తో పాటు ఆవిష్కరణలు, పరిశోధనలు, స్టార్టప్‌లకూ అవకాశం కల్పిస్తాం. క్వాంటమ్ కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను దిగుమతి చేసుకోకుండా.. ఇక్కడే తయారు చేసుకోవాలన్నది లక్ష్యం. క్వాంటమ్ పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, ఆల్గరిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకుందాం. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి భవిష్యత్తులో అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా మారుతుంది. దీనికి అవసరమైన టెక్నాలజీని, భాగస్వామ్యాలను అందించాలని నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కోరుతున్నాం' అని సీఎం పేర్కొన్నారు.

**అందుబాటులోకి తొలి ఓపెన్ క్వాంటమ్ కంప్యూటర్**

దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటమ్ కంప్యూటర్ అమరావతిలో ఏప్రిల్ 14 నుంచి అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నామని, ఇది విద్యార్థులు, పరిశోధకుల టెస్టింగ్‌కు సిద్ధంగా ఉంటుందని క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెస్ సతీష్‌కుమార్ సీఎంకు వివరించారు. క్వాంటమ్ ఎకోసిస్టమ్‌కు అనువుగా టెస్ట్‌బెడ్స్, సర్టిఫికేషన్ లాంటివి ఉండాలని సీడాక్ ఈడీ సుదర్శన్ వివరించారు. జాతీయ క్వాంటమ్ మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకోవడంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఎన్‌క్యూఎం మిషన్ డైరెక్టర్ జేవీబీ రెడ్డి తెలిపారు. క్వాంటమ్ సిమ్యులేటర్స్, బయోసెన్సర్లు, మినరల్ సెన్సర్లు, లేజర్ అప్లికేషన్స్ అమరావతి క్వాంటమ్ వ్యాలీలో అందించేందుకు సిద్ధమని వివిధ క్వాంటమ్ కంప్యూటింగ్ సంస్థలు చెప్పాయి.

# ప్రపంచ అశాంతికి సాంస్కృతిక వారసత్వమే పరిష్కారం

ప్రపంచం అస్థిరత్వంతో సతమతమవుతూ, అశాంతి జ్వాలలతో దహించుకుపోతున్న క్లిష్ట సమయంలో సాంస్కృతిక వారసత్వమే మానవాళికి మార్గం చూపుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇవాళ మహావీర్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని కోబా తీర్థ్‌లో ఏర్పాటు చేసిన 'సమ్రాట్ సంప్రతి మ్యూజియం'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ మ్యూజియం ఇచ్చే సందేశం కేవలం భారతదేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి అత్యంత కీలకమని అన్నారు.

అశోక చక్రవర్తి మనవడు, అహింసా మార్గాన్ని ప్రచారం చేసిన సమ్రాట్ సంప్రతి పేరుతో ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా సేకరించిన జైన సమాజానికి చెందిన అమూల్యమైన కళాఖండాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. వీటిలో కొన్ని 1000 సంవత్సరాల కంటే పురాతనమైనవి కావడం విశేషం. దశాబ్దాల పాటు తమ జీవితాలను అంకితం చేసి, భారతదేశం, నేపాల్ నుంచి ఈ కళాఖండాలను సేకరించిన జైన సన్యాసి ఆచార్య పద్మసాగర్ సూరీశ్వర్జీ సేవలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ మ్యూజియం కేవలం కళాఖండాల భాండాగారం మాత్రమే కాదని, ఇది జైన ఆరాధనకు, సంస్కృతికి, వారసత్వ పరిరక్షణకు ఒక శక్తిమంతమైన కేంద్రమని ప్రధాని మోదీ అభివర్ణించారు. కోబా తీర్థ్ ఎంతో కాలంగా శాంతికి, ఆధ్యాత్మిక సాధనకు నెలవుగా ఉందని గుర్తుచేశారు. ఈ మ్యూజియం రూపకల్పనలో వేదాలు, పురాణాలు, ఆయుర్వేదం వంటి భారతీయ సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని, ఇది మన భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు ఈ కేంద్రాన్ని పెద్ద సంఖ్యలో సందర్శించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మ్యూజియంలో జైన తత్వశాస్త్రం, తీర్థంకరుల జీవితాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాలు, ఆలయ నమూనాలు, చారిత్రక కళాఖండాలతో కూడిన ఏడు గ్యాలరీలు ఉన్నాయి. సంప్రదాయ ప్రదర్శనలతో పాటు ఆధునిక డిజిటల్, ఆడియో–విజువల్ టెక్నాలజీని మేళవించి సందర్శకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నారు.

**'వికాస్ భీ, విరాసత్ భీ'కి ఇది నిదర్శనమన్న గుజరాత్ ప్రభుత్వం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఈ మ్యూజియం సాంస్కృతిక పరిరక్షణ కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం రెండూ) అనే ప్రభుత్వ దార్శనికతకు ఈ మ్యూజియం నిదర్శనమని, ప్రధాని చేతుల మీదుగా ఇది ప్రారంభం కావడం జైన సమాజానికి గర్వకారణమని తెలిపారు.

# నేడు నెల్లూరు, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

-మొదటిపేజీ తరువాయి

అనంతరం కడప జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టకు చేరుకుని, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా పేదలకు పెద్ద ఎత్తున నగదు బదిలీ జరుగుతోంది. గడిచిన 22 నెలల్లోనే ప్రభుత్వం పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు రూ.60,437 కోట్లను అందించింది. ఇందులో భాగంగా ఏప్రిల్ నెలకు గానూ రాష్ట్రవ్యాప్తంగా 62.60 లక్షల మంది పింఛనుదారులకు రూ.2,724 కోట్లను విడుదల చేసింది. సీఎం పర్యటించనున్న నెల్లూరు జిల్లాలో 2.91 లక్షల మందికి రూ.128 కోట్లు, ఉదయగిరి నియోజకవర్గంలో 39,330 మందికి రూ.17.81 కోట్లు, వింజమూరు మండలంలో 5,484 మందికి రూ.2.47 కోట్లు పింఛన్ల రూపంలో అందనున్నాయి.

**సీఎం పర్యటన సాగేదిలా...**

ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11 గంటలకు వింజమూరుకు చేరుకుంటారు. అక్కడి ఉత్తర ఎస్సీ కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పాతూరు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2:15 గంటలకు ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. వింజమూరు పర్యటన ముగించుకుని, సాయంత్రం 4:25 గంటలకు సీఎం చంద్రబాబు కడప జిల్లా ఒంటిమిట్టకు చేరుకుంటారు. సాయంత్రం 6:15 గంటలకు కోదండరామస్వామి వారిని దర్శించుకుని, ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత 6:45 గంటలకు కల్యాణ వేదిక వద్ద జరిగే శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి పాల్గొంటారు. స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేస్తారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి బుధవారం రాత్రి ఒంటిమిట్టలోనే బస చేయనున్నారు.

# దద్దరిల్లిన ఇస్ఫహాన్

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూంకరించారు. మరోపక్క– కాస్త ముందుగానే యుద్ధాన్ని ఆయన ఆపేస్తారని సంకేతాలు వెలువడుతున్నాయి. తాజా దాడి వీడియోను 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ పోస్టు చేశారు. మరోవైపు పశ్చిమాసియాలో శాంతికి వీలుగా దాడుల్ని తక్షణం ఆపాలని చైనా, పాకిస్థాన్ ప్రతిపాదించాయి.

**అగ్రరాజ్యానికి షాకిస్తున్న దేశాలు**

ఇరాన్‌పై యుద్ధం కొనసాగిస్తోన్న అమెరికాకు కొన్ని దేశాలు షాక్ ఇస్తున్నాయి. యుద్ధంలో పాల్గొనే అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేయడానికి ఇటలీ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రసార మాధ్యమాలు వెల్లడించాయి. ఇటీవల స్పెయిన్ సైతం ఇదే తరహా ప్రకటన చేసింది. ఇరాన్‌పై దాడుల్లో జోక్యం చేసుకోవడానికి ఈయూ దేశాలు ఇష్టపడటం లేదు. సిసిలీలోని తమ కీలక వైమానిక స్థావరాన్ని అమెరికా విమానాలు ఉపయోగించుకోవడానికి అనుమతి నిరాకరిస్తున్నట్లు ఇటలీ ప్రకటించింది. పశ్చిమాసియాకు వెళ్లే ముందు సిసిలీలోని వైమానిక స్థావరంలో బాంబర్ విమానాలను నిలపడానికి ఇటలీ అనుమతిని అమెరికా కోరినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి.

**హర్మూజ్ తెరవకుండానే యుద్ధ ముగింపునకు ట్రంప్ సిద్ధం!**

ఇరాన్‌తో యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనాన్ని ప్రచురించింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవకపోయినా, ప్రస్తుత సైనిక చర్యలను ముగించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికారుల్ని ఉటంకిస్తూ వెల్లడించింది. హర్మూజ్‌ను బలవంతంగా తెరిపించే ప్రక్రియకు తాము అనుకున్న 4 నుంచి 6 వారాల గడువు కంటే ఎక్కువ సమయమే తీసుకుంటుందని అమెరికా అంచనా వేసిందని తెలిపింది. ఇప్పటికే 30వ రోజుకు చేరుకున్న యుద్ధాన్ని మరింత పొడిగించకుండా ముగించాలని యోచిస్తున్నట్లుగా పేర్కొంది. ఇరాన్ నౌకాదళం, క్షిపణి నిల్వలను బలహీనపరచడాన్ని అమెరికా ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపింది. ఈ లక్ష్యాలు సాధించిన తర్వాత యుద్ధాన్ని తగ్గిస్తూ, దౌత్యపరంగా ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ యోచిస్తున్నారని, హర్మూజ్‌ను వెంటనే తెరవడానికి సైనిక చర్యలు చేపడితే యుద్ధం మరింత కాలం కొనసాగాల్సి వస్తుందని అమెరికా అంచనా వేసిందని చెప్పింది. అందుకే ఆ బాధ్యతను యూరప్, గల్ఫ్ దేశాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలిస్తోందని వెల్లడించింది.

**మా దృష్టి యురేనియం నిల్వలపైనే: నెతన్యాహు**

ఇరాన్‌పై అమెరికాతో కలిసి నిర్వహిస్తున్న ఆపరేషన్ ఇప్పటికే సగం దూరం దాటిపోయిందని, లక్ష్య సాధన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. టెహ్రాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడంపైనే ఇప్పుడు దృష్టి సారించామని ఆయన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇరాన్ సైనిక, అణు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలపై ఇప్పటికే కోలుకోలేని దెబ్బకొట్టామని చెప్పారు. "వాళ్లు అణ్వాయుధాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వాటిని అమెరికా నగరాలపై వినియోగించే సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటున్నారు. ఆ పర్యవసానాన్ని నివారించడమే యుద్ధం ముఖ్య ఉద్దేశం" అని నెతన్యాహు స్పష్టంచేశారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను బయటకు తరలించాల్సిందేనని ట్రంప్ పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. ఆపరేషన్ ఎప్పుడు ముగుస్తుందన్న విషయంపై నెతన్యాహు స్పష్టమైన సంకేతాలు ఇవ్వలేదు.

**భూగర్భ కేంద్రానికి ఇరాన్ యురేనియం**

తాజా దాడులకు కొద్దిసేపటి ముందే ఇరాన్ సుమారు 540 కిలోల యురేనియంను 18 కంటెయినర్లలో ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్లు ఉపగ్రహ దృశ్యాలు వెల్లడిస్తున్నాయి. తమతో ఒప్పందం కుదుర్చుకోకపోతే ఆ దేశంలో భారీ విధ్వంసాన్ని సృష్టిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడ భారీఎత్తున దాడులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా దుబాయ్ తీరంలో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. చెలరేగిన మంటలు కాసేపటి తర్వాత అదుపులోకి వచ్చాయి. నౌక నుంచి చమురు బయటకు రాలేదని అధికార వర్గాలు తెలిపాయి.

**ఐదు అంశాలతో శాంతి మంత్రం**

పశ్చిమాసియాలో ఘర్షణలకు తెరదించడానికి చైనా, పాకిస్థాన్ ఐదు అంశాల ప్రతిపాదనను తెరపైకి తెచ్చాయి. తమ దేశానికి వచ్చిన పాక్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇశాక్ దార్‌తో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశమైనప్పుడు ఇది తెరపైకి వచ్చింది. తుర్కియే, ఈజిప్టు, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులతో తాను జరిపిన చర్చల గురించి దార్ వివరించారు. తక్షణం వైరాన్ని వీడటం, సాధ్యమైనంత త్వరగా చర్చలు ప్రారంభించడం, సైనికేతర లక్ష్యాలకు రక్షణ కల్పించడం, నౌకాయాన భద్రత కల్పించడం, ఐరాస ఒప్పందాన్ని గౌరవించడం గురించి ప్రతిపాదనలో ఉంది. మానవతా సాయానికి వీలు కల్పించాలని విజ్ఞప్తి చేశాయి.

## ఓపికగా వినే నాయకుడు ఉండడం మన అదృష్టం

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాల్గొన్నారు. 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని పార్టీ యూనిట్లను, బూత్‌లను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని కోరారు. అందరం కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని ఒక పటిష్టమైన వ్యవస్థలా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ఓపికగా వినే గొప్ప నాయకుడు చంద్రబాబు గారు మనకు ఉండటం మనందరి అదృష్టమని లోకేశ్ అన్నారు. శిక్షణకు హాజరైన క్లస్టర్ ఇంఛార్జ్‌లను ఉద్దేశించి, "మీరంతా తెలుగుదేశం పార్టీకి కాబోయే భవిష్యత్ నాయకులు" అని పేర్కొంటూ వారిలో ఉత్సాహం నింపారు.

## ఇక మీరు కూడా మా శత్రువులే...

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరాయి. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) సంచలన హెచ్చరిక జారీ చేసింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, గూగుల్, ఆపిల్ వంటి బడా అమెరికన్ టెక్ కంపెనీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని బెదిరించింది. ఈ సంస్థలు తమకు చట్టబద్ధమైన లక్ష్యాలని ప్రకటించింది. ఇరాన్ ప్రభుత్వ అనుకూల మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ ఈ వివరాలను వెల్లడించింది. ఏప్రిల్ 1వ తేదీ రాత్రి 8 గంటల నుంచి ఈ కంపెనీలపై దాడులు ప్రారంభిస్తామని ఐఆర్‌జీసీ స్పష్టం చేసినట్లు పేర్కొంది. మధ్యప్రాచ్యంలోని ఈ కంపెనీల కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది, సమీపంలో నివసించే ప్రజలు వెంటనే ఆ ప్రాంతాలను ఖాళీ చేయాలని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయెల్ జరిపిన దాడులకు, అమెరికా ఇంటెలిజెన్స్ అందించిన మద్దతుకు ప్రతీకారంగానే ఈ హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ అత్యాధునిక కృత్రిమ మేధస్సు (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించి ఇరాన్‌కు చెందిన సుప్రీం లీడర్‌తో సహా 250 మందికి పైగా సీనియర్ అధికారులను హతమార్చిందని, దీనికి ఈ టెక్ కంపెనీలు సహకరించాయని ఐఆర్‌జీసీ ఆరోపిస్తోంది. అందుకే ఈ సంస్థలను 'చట్టబద్ధమైన లక్ష్యాలు'గా పరిగణిస్తున్నామని తన ప్రకటనలో పేర్కొంది. మెటా, గూగుల్, ఆపిల్‌తో పాటు బోయింగ్, టెస్లా వంటి 15కు పైగా కంపెనీలు తమ హిట్ లిస్ట్‌లో ఉన్నాయని ఐఆర్‌జీసీ తెలిపింది. తమ నాయకులపై ఇలాంటి 'టార్గెటెడ్ హత్యలు' కొనసాగితే దాడుల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరించింది. కాగా, ఈ నెలలోనే బహ్రెయిన్, యూఏఈలలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై డ్రోన్ దాడులు జరిగినట్లు అమెజాన్ ధృవీకరించడం గమనార్హం.

## కేరళలో లెఫ్ట్ కూటమి గెలుపొందాలని మోదీ కోరుకుంటున్నారు

కేరళలో లెఫ్ట్ కూటమి గెలుపొందాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సీపీఐ(ఎం) వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్ వింగ్ పార్టీ అని విమర్శించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా లెఫ్ట్ పార్టీ నేతలు బీజేపీతో జతకట్టారని అన్నారు. అందుకే కేరళలో ఎల్డీఎఫ్ గెలుపొందాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. కన్నూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, మోదీ ప్రతిచోట మతం, దేవుడి గురించి మాట్లాడుతారని, కానీ కేరళలో మాత్రం కనీసం శబరిమల బంగారం చోరీపై కూడా మాట్లాడటం లేదని మండిపడ్డారు. బంగారు తాపడాలు మాయం కావడం వెనుక సీపీఐ నేతల హస్తం ఉందని ఆరోపించారు. సీపీఐతో జతకట్టడం వల్లే బీజేపీ నాయకులు శబరిమల అంశంపై మాట్లాడటం లేదని అన్నారు. బీజేపీతో జతకట్టడం సీపీఐలోని కొంతమంది నాయకులకు ఇష్టం లేదని, అందుకే వారు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్రులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. శబరిమల ఆలయంలో బంగారం చోరీకి సంబంధించి సీపీఐ(ఎం) నాయకులపై బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఇక్కడి ఎల్డీఎఫ్ మధ్య ఒక అవగాహన ఉందని ఆరోపించారు. కేరళ ముఖ్యమంత్రిని నరేంద్రమోదీ నియంత్రిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేరళ ముఖ్యమంత్రిని జైల్లో పెట్టగలిగే తాళం చెవి మోదీ వద్ద ఉందని, కానీ ఆయన చర్యలు మాత్రం తీసుకోరని అన్నారు.

## రైతులను ఇబ్బందిపెడితే సహించబోం

-మొదటిపేజీ తరువాయి

దళారులను అడ్డుపెట్టుకుని రెవెన్యూ అధికారులు చిన్న, సన్నకారు రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పీజీఆర్ఎస్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బందరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొందరు ఎమ్మార్వోలు, ఆర్డీవో కలిసి ఆక్వా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చిన్నాపురం, వాడపాలెం, వాడగొయ్యి, కోన, పల్లెతుమ్మలపాలెం, కెపిటి పాలెం, పాతేరు వంటి గ్రామాల్లో ఎకరం, రెండు ఎకరాల రైతులను చెరువుల మరమ్మతులు చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. మరోవైపు పెద్ద ఎత్తున భూములు ఉన్న వారికి సౌకర్యాలు కల్పిస్తూ, చిన్న రైతులపై ఆంక్షలు విధించడం వికృత ధోరణి అని అన్నారు. చెరువు మరమ్మతులకు ఎకరాకు రూ.50 వేల వరకు, బోరు వేసేందుకు మరో రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పెదపట్నం, కానూరు గ్రామాల్లో పెద్ద ఎత్తున మడ అడవులను చెరువులుగా మార్చుకుంటున్నా పట్టించుకోకుండా, కోన గ్రామంలో చిన్న రైతును వేధించడం అన్యాయమని ప్రశ్నించారు. ముడుపుల ప్రభావంతో అధికారులు రైతులపై అన్యాయాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని పేర్ని నాని స్పష్టం చేశారు.

## మా దగ్గర కొంటారా..? హర్మూజ్‌కు వెళ్తారా..?

-మొదటిపేజీ తరువాయి

పిలుపును నిరాకరించిన పలు దేశాలనుద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. "హర్మూజ్ జలసంధి కారణంగా ఇంధనం కొరత ఎదుర్కొంటున్న దేశాలకు.. ఇరాన్‌పై చేస్తోన్న యుద్ధంలో కలిసిరాని యూకే వంటి దేశాలకు నాదొక సూచన. మొదటిది.. అమెరికా నుంచి చమురు కొనాలి. అది మా దగ్గర పుష్కలంగా ఉంది. రెండవది.. కొంత ఆలస్యమైనా ధైర్యం కూడగట్టుకుని ఆ జలసంధికి వెళ్లి.. దానిని స్వాధీనం చేసుకోండి. మీ కోసం మీరే పోరాడటం నేర్చుకోవాలి. మీరు మాకు అండగా రావడం లేదు.. అలాగే మీకు సహాయం చేయడానికి అమెరికా మీతో రాదు. ఇరాన్ దాదాపుగా నాశనమైంది. కష్టమైన పని పూర్తయింది.. వెళ్లి మీ చమురును మీరే తెచ్చుకోండి" అని పోస్టులో హెచ్చరించారు.

## ఆ విషయంలో జగన్ క్రెడిట్‌ను ఎవరూ దొంగిలించలేరు

వైసీపీ అధ్యక్షుడు జగన్ ది క్రిమినల్, దోపిడీ, విధ్వంసం, అవినీతి క్రెడిట్ అని, దానిని ఎవరూ చోరీ చేయలేరని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుది అభివృద్ధి క్రెడిట్ అని, దాని దరిదాపుల్లోకి కూడా జగన్ రాలేరని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రెడిట్‌ను జగన్ చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బాబాయి హత్య, మద్యం స్కామ్ క్రెడిట్ ఆయనదే**

తన బాబాయిని హత్య చేసి పిన్నమ్మ మెడలో తాళి తెంచిన హంతకులకు జగన్ అండగా నిలుస్తున్నారని కొల్లు రవీంద్ర తీవ్ర ఆరోపణలు చేశారు. బాబాయి హత్య కేసులో జగన్ ఆడించిన డ్రామాల క్రెడిట్‌ను ఎవరూ కోరుకోరని, ఆ క్రెడిట్ కేవలం ఆయనకే దక్కుతుందన్నారు. "రూ.3,500 కోట్ల అతిపెద్ద నకిలీ మద్యం స్కామ్ జగన్ హయాంలోనే జరిగింది. ప్రజల ప్రాణాలు పోయాయి. మహిళల మాంగల్యాలు మంటగలిశాయి. ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్, గంజాయి ద్వారా కోట్లు దండుకున్నారు. యువతకు ఉద్యోగాలు లేకుండా చేసి గంజాయికి బానిసలను చేశారు.

# ఘనంగా గూడుపమ్మ తల్లి పండగ






- భక్తులతో పోటెత్తిన ఆలయం
- ఆలయ ఆచార, సంప్రదాయలతో ఊయల సేవ
- రమణయ్యపేట గ్రామస్తుల సహకారంతో 10వేల మందికి అన్నదానం

**నక్కపల్లి,పెన్ సత్తా మార్చి31 :** మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం సాయంత్రం వరకూ ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రంగా మారిపోయింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి గూడుపమ్మ ఆలయంలో భక్తుల దర్శనాలు ప్రారంభమయ్యాయి. అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయం బయట, లోపల వున్న క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దర్శనానికి గంటన్నర నుంచి రెండు గంటల సమయం పట్టింది. మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం గ్రామ ప్రధాన జంక్షన్లో ఉత్సవ ఆచార, సంప్రదాయల ప్రకారం ఊయల సేవ నిర్వహించారు. సుమారు 60 అడుగులకు పైగా పొడవైన స్తంభాల (చెట్లు)ను గ్రామస్తులంతా నిలబెట్టి ఊయల సేవ నిర్వహించారు. రేబాక గూడుపమ్మ ఆలయం వద్ద మధ్యాహ్నం సుమారు 10వేల మంది భక్తులకు రమణయ్యపేట గ్రామస్తుల సహకారంతో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చై ర్మన్ తోట నగేశ్, జనసేన నియోజకవర్గం ఇన్చార్జి గెడ్డం బుజ్జి, వైయస్సార్సీపి పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ. టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్,ఎస్ఐ సన్నిబాబు తదితరులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ పెద్దలు, పూజార స్త్రీలు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఘనమైన ఏర్పాట్లు చేపట్టారు. అదే విధంగా నక్కపల్లి మండలం సీతంపాలెం, చినదొడ్డిగల్లు గ్రామాల్లో కూడా మంగళవారం గూడుపమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా ఆలయాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు ఈ గ్రామాల్లో అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయం వద్ద కోలాటం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సిఐ మురళి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# జాతీయ రహదారి పై బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు





- రహదారి ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదు.
- జాతీయ రహదారి పై ఆక్రమణలు, అనధికార కట్టడాలు తొలగించాలి.
- బస్సులు వంటి భారీ వాహనాల ఫిట్నెస్ పరిశీలించాలి.
- బస్సులలో అగ్నిప్రమాదాల నివారణకు భద్రతా ఏర్పాట్లు ఉండాలి.

**ఏలూరు, పెన్ సత్తా, మార్చి 31:**
జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ, దెందులూరు ఎమ్మెల్యే తో కలిసి అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్ష నిర్వహించారు.
జాతీయ రహదారి పై ప్రమాదాలు అధికంగా సంభవించే (బ్లాక్ స్పాట్స్) ప్రదేశాలలో ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లతో కలిసి రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రహదారి ప్రమాదాల కారణంగా జిల్లాలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా అధికారులు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ వాహనం ఫిట్నెస్ తో ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్ మాత్రమే వాహనం నడిపేలా చూడాలని, డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాతీయ రహదారి పై పటిష్ట మైన నిఘా పెట్టాలన్నారు. జాతీయ రహదారి పై మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలను గుర్తించి వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు, డ్రైవర్, యజమానుల పై కేసులు నమోదు చేయాలన్నారు. బస్సులలో అగ్నిప్రమాద నివారణకు భద్రతా ఏర్పాట్లు ఉండేలా పరిశీలించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం, సెల్ఫోన్లు ఉపయోగిస్తూ డ్రైవ్ చేయడం, త్రిబుల్ రైడింగు, రాంగ రూటు డ్రైవింగు, రోడ్ల మలుపు ప్రాంతాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని వీటి నియంత్రణ పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగించాలని, ముఖ్యంగా పాఠశాల, కళాశాలలు విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా అధిక వెలుగు కలిగిన ఎల్ఈడి లైట్లు వినియోగం కారణంగా ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా అధిక వెలుగు ప్రసరించే ఎల్ఈడి లైట్లు వినియోగించే వారి పై కేసులు నమోదుచేయడంతోపాటు వాటిని అమర్చే షాపు యజమానుల పై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.
జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జాతీయ రహదారి పై అనధికార కట్టడాలు, ఆక్రమణల ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని గుర్తించి వెంటనే తొలగించాలన్నారు. జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు ఫిట్నెస్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఫిట్నెస్ లేని వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేయడంతోపాటు, వాహన యజమాని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రమాద సమయంలో క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనాలు సిద్ధంగా ఉండేలా 108 వాహనాల సిబ్బందితో సమన్వయము చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రాలకు అధిక శబ్దాలతో కూడిన సైలెన్సర్లు వినియోగించేవారి పై కేసులు నమోదు చేయాలన్నారు.
దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో జాతీయ రహదారి అలైన్మెంట్ సక్రమంగా లేని కారణంగా కొన్ని చోట్ల రోడ్డు కృంగిపోయి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి నిర్మాణాన్ని సరిచేయాలని కోరారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారిలో దెందులూరు-గుండుగొలను మధ్య సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయలేదని, సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారిలో డివైడర్లలో చెట్లు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత రహదారి నిర్వహణ సంస్థదని , కానీ నిర్వహణ పనులు చేపట్టడంలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారి నిర్వహణ పనులను సంబంధిత కాంట్రాక్టు ఏజెన్సీ వారి పట్టించుకోవడంలేదని , జాతీయ రహదారి నిర్వహణ పనులు సక్రమంగా సాగేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.
ఉప రవాణా కమీషనర్ కరీమ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదం కారణంగా క్షతగాత్రులకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఆసుపత్రులలో రూ. 1. 50 ల వరకు కాష్ లెస్ ట్రీట్మెంట్ కు అవకాశం ఉందని,ప్రమాదం జరిగిన 72 గంటలలోగా తెలియజేయాల్సి ఉంటుందని చెప్పారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ రమేష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా. శోభా, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, జిల్లా పరిశ్రమల శాఖాధికారి వెంకటరావు, జాతీయ రహదారి సంస్థ అధికారులు, పోలీసు, రవాణా శాఖాధికారులు పాల్గొన్నారు.



# హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువును సుందరీ కరణ చేయాలి

- హైదర్ నగర్ డివిజన్ ఎంసీపీఐ (యూ ) పార్టీ కన్వీనర్ ఇక్రాన్ షేక్ ఆధ్వర్యంలో
- ఆల్విన్ కాలనీ సర్కిల్
- ఉప కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన
- యంసిపిఐ(యు) నాయకత్వం



**శేరిలింగంపల్లి, మార్చి 31: న్యూస్ ఇండియా ప్రతినిధి కే. వినోద్ కుమార్**
ఆల్విన్ కాలనీ సర్కిల్:– హైదర్ నగర్ లో గల అలీ తలాబ్ చెరువును సుందరీకరణ చేయాలనీ ఆల్విన్ కాలనీసర్కిల్ ఉప కమిషనర్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2022లో శిలాఫలకం వేసి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు .మురుగునీరు చెరువులో కలవడం వలన చెరువు నిండా గుర్రపు డెక్క నిండిపోయింది. ఓ పక్క దుర్వాసనలను వెదజల్లుతుంది మరోపక్క దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు అనారోగ్య సమస్యలకు పాలవుతున్నారని,.పక్కనే ఉన్న గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రజలు డెంగ్యూ లాంటి ప్రాణాంతక జ్వరాలతో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ గారికి వివరించడం జరిగింది. హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క వెంటనే తొలగించి ప్రజలను ఆరోగ్యాలు అవకుండా కాపాడాలని, చెరువు సుందరికరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్,పల్లె మురళి, హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్, స్థానిక వాసులు అఫ్రోజ్, జహంగీర్ ముస్తఫా హాజరయ్యారు.
ఇక్రాన్ షేక్ కన్వీనర్ హైదర్ నగర్ డివిజన్

# సమస్యలు పరిష్కరించమంటే జీతాలు కట్ చేస్తారా

ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీల ఆందోళన



**నక్కపల్లి, పెన్ సత్తా, మార్చి 31:** అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తే రెండు రోజుల జీతం కట్ చేయడం అన్యాయమని నక్కపల్లి మండల అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.మార్చి రెండో తేదీ చలో విజయవాడ ధర్నా చేసినందుకు అంగన్వాడీలకు అన్ని జిల్లాల్లో ఒకరోజు జీతం కట్ చేస్తే అనకాపల్లి జిల్లాలో రెండు రోజులు జీతం కట్ చేయడం అన్యాయమని అన్నారు. మంగళవారం నక్కపల్లి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు అంతా మాట్లాడుతూ అంగన్వాడీలకు వచ్చే వేతనం రూ.11,500లు మాత్రమేనని
అందులో రెండు రోజులు జీతం కట్ చేసి రూ.10659 లు వేశారన్నారు. చాలీచాలని జీతంతో జీవితాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ధర్నాలో రెండు రోజులు జీతం కట్ చేయడం అన్యాయమని ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే మే నెల అంతా అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి
ప్రాజెక్ట్ అధ్యక్షులు చిన్నమ్మలు ,సుబ్బలక్ష్మి ,రమణమ్మ, లక్ష్మి ,తులసి, నూకరత్నం , కవిత తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

**పెన్ సత్తా, మార్చి 31:** నేడు మన చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది . ఈ శిబిరానికి మండలంలోని ప్రజలు ఈ క్రింద తెలపబడిన వైద్యులు చిన్నపిల్లల డాక్టర్ మరియు జనరల్ మెడిసిన్ ఎముకల డాక్టర్ స్త్రీల వైద్య నిపుణులు దంత వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు 01.04.2026న నేడుఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అందుబాటులో ఉంటారని చింతకాని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చూపించుకునే పేషెంట్లు ఆధార్ కార్డు తమ వెంట తీసుకుని రావలసిందిగా అదేవిధంగా వచ్చిన వారికి పరీక్ష చేసి రక్త పరీక్షలు చేసి తగు మందులు ఇస్తామని తెలియజేసినారు ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉంటే పై ఆసుపత్రికి కూడా రిఫరల్ చేస్తామని ఈ కార్యక్రమానికి మండల ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మరియు రాజకీయ నాయకులు అందరూ సహకరించవలసిందిగా కోరడమైనది

PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
బుధవారం 1 ఏప్రిల్2026

## తిర్లాపురం గ్రామంలో  నర్సరీని సందర్శించిన టీఏ. వై.కృష్ణయ్య  మరియు ఈసి. హుస్సేన్

**చింతకాని  , పెన్ సత్తా, మార్చి 31**చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో నర్సరీలోని పెరుగుతున్న మొక్కలను గ్రామపంచాయతీ  టీఏ.వై.కృష్ణయ్య మరియు ఈసి. హుస్సేన్ మరియు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు పంచాయతీ కార్యదర్శి ఉమారాణి సమక్షంలో నర్సరీలోని మొక్కలు సందర్శించటం జరిగింది.నర్సరీలోపెంచుతున్నమొక్కలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు  మొక్కలకు పెంచాలని ఆదేశించారు. ప్రస్తుత  వేసవిలో నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని సూచించారు. మొలకలు రాని బ్యాగులకు మళ్లీ గింజలు నాటాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న మొక్కలకు పురుగు మందు స్ప్రే చేయాలి మరియు ప్రత్యేకంగా మొక్కలకు రక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  గోగుల నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## తిర్లాపురం గ్రామలో గేదెల షెడ్డు నిర్మాణం పనులు పరిశీలన చేసిన టీఏ. వై.కృష్ణయ్య  మరియు ఈసి. హుస్సేన్

- గ్రామ సర్పంచ్: చాపలమడుగు వీరబాబు



**చింతకాని  , పెన్ సత్తా, మార్చి 31**చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం  గ్రామానికి చెందిన రెడ్డిపోయిన హనుమంతరావు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గేదెల/ షెడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఈ పథకం కింద పాడి పశువులకు, గేదెల కోసం శాశ్వత షెడ్లను నిర్మించుకోవడానికి నిధులు సమకూరుతాయి, ఇది పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. పశువుల సంఖ్యను బట్టి షెడ్డు పరిమాణం  ఉంటుంది అని పంచాయతీ టీఏ. వై.కృష్ణయ్య మరియు ఈసి. హుస్సేన్ ఫీల్డ్ విజిట్ చేసి గేదెల షెడ్డు కొలతలను  పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, హుస్సేన్, గోగుల నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పీటిసివాకిటి పద్మ అనంతరెడ్డి.



**వలిగొండ మండలం  , పెన్ సత్తా, మార్చి 31.**వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోగారం మైసమ్మ అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం తండ్రి మల్లయ్య మరణించగా వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామరాంరెడ్డి,అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు, పులిపలుపుల రాములు,అరూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,ఎస్.కె రసూల్, ఆవుల స్వామి,వేముల అనిల్,బోగారం ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీకి పునర్జీవం

**మహిళా స్వావలంబన లక్ష్యంగా ఉచిత ప్రయాణం -- ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి జిల్లా  , పెన్ సత్తా, మార్చి 31**వనపర్తి: మహిళా ఆర్థిక స్వావలంబననే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతోందన్నారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనపర్తి బస్టాండ్‌లో నిర్వహించిన "లాభాల బాటలో ఆర్టీసీ" కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాల్లో 290 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించారని, దీని ద్వారా ఆర్టీసీకి సుమారు రూ.10 వేల కోట్ల ఆదాయం సమకూరిందన్నారు.

కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీకి పునర్జీవం వచ్చిందని, గతంలో బీఆర్ఎస్ పాలనలో క్షీణించిన సంస్థ ఇప్పుడు లాభాల దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో బస్సులు నడపడం ద్వారా వారికి నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం లభిస్తోందని తెలిపారు.

రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు చేరేలా చర్యలు తీసుకుంటామని, మహిళా సమాఖ్యల ద్వారా కొనుగోలు చేసిన అద్దె బస్సులు గ్రామీణ రవాణాను మెరుగుపరుస్తాయని చెప్పారు.

వనపర్తిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మారుతి డిపో పక్కన ఉన్న వ్యాపారులను తరలించే విషయంపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించాలని సూచించారు. పట్టణ శివారులో 20 ఎకరాల్లో కొత్త డిపో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అలాగే వనపర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో రూ.200 కోట్లతో సీసీ రోడ్లు, పెబ్బేరు బస్టాండ్‌లో రూ.1.20 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

దేశంలోనే తెలంగాణలో అమలవుతున్న ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం ఆదర్శంగా నిలుస్తోందని, వనపర్తిని ముందంజలో నిలపాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, ఉమాదేవి, ఇందిర, ఆర్టీసీ డీఎం దేవేందర్ గౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలి.




**, పెన్ సత్తా, మార్చి 31** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.


భారతీయ జనతా పార్టీ పండి త్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సారధ్యంలో ప్రశిక్షణ మండల కన్వీనర్ లోడే లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక శివ సాయి ఫంక్షన్ హాల్ లో 24 గంటల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచంపల్లి, వలిగొండ మండలంలోని ప్రతి గ్రామం నుండి  భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా ఏడు కాలాంశాలుగా పార్టీ సిద్ధాంతాల పైన కార్యకర్తలకు ఒక్కొక్క శిక్షకుడు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. మండలంలో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, భారత ప్రభుత్వం చేసే సంక్షేమ ఫలాలను అట్టడుగు వర్గాల వాళ్లకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని వచ్చినటువంటి వక్తలు కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమ ముగింపు సమావేశానికి భారతీయ  జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు , ప్రశిక్షణ కమిటీ కో కన్వీనర్ డాక్టర్ కళ్యాణ్ నాయక్, ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల పైన భారతీయ జనతా పార్టీలో ఎదిగినటువంటి కార్యకర్త ఏ స్థాయికి అయిన ఎదిగే అవకాశం ఉందని , కాబట్టి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ , జిల్లా ప్రతిక్షణ కమిటీ కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి , జిల్లా ప్రశిక్షణ కమిటీ కో కన్వీనర్లు మల్లారెడ్డి , వైజయంతి , ఆనంద్,  రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ , మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ధనంజయ , బందారపు లింగస్వామి , జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కందుల  తానేష గౌడ్, మందనరసింహ ముదిరాజ్, రాములు, శ్రీనివాస్, ఆనంద్ , చిక్క కృష్ణ , రాజేందర్ యాదవ్ , రంగారెడ్డి , పోచంపల్లి రూరల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు షాహేష్ , వలిగొండ మండల ప్రశిక్షణ కో కన్వీనర్లు, రంజిత్ రెడ్డి , మందుల లక్ష్మి , మండల ఉపాధ్యక్షులు నాగరాజు , అమరేందర్ ,మండల ప్రధాన కార్యదర్శులు  దయాకర్ , నరేందర్ రెడ్డి మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ )

**, పెన్ సత్తా, మార్చి 31**ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలాని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ మరియు వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని , ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని , ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు . దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని , దాంతో మరింత ఆలస్య మవుతుందని విజయశాంతి తెలిపారు దానిపై ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం , రడశీ సురేష్ , లింగన బోయిన సతీష్ , బత్తిన మధుగౌడ్ , రవిచంద్ర చౌహాన్ , ఎస్ డి బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , భుక్య శ్రీనివాస్ నాయక్ , అజ్మీరా వీరన్న నాయక్ , ఎస్.కే.సలీం , గాజుల రవి , మెట్టు వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాస్ , దొడ్డా శ్రీనివాస్ రెడ్డి , రవీంద్ర నాయక్ , కొట్టే ఉపేందర్ , గాలి రాము గౌడ్ , యాకుబ్ , బచల పద్మాచారి , యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .




## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న తెలంగాణ రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్...





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  , పెన్ సత్తా, మార్చి 31**తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్  పులిమామిడి లక్ష్మీనారాయణ మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

ప్రెసిడెంట్  పులిమామిడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది అంతేకాకుండా ప్రతి ఒక్క రేషన్ డీలర్ కి శ్రీరాములవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని  మనసారా కోరుకుంటున్నాను

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు యూకే శేఖర్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కోరం ముత్తయ్య , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర రామ, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగులోతు హేమ చందర్, జిల్లా ఉపాధ్యక్షులు  భూక్య సాయి కౌశిక్ ,భద్రాచలం డివిజన్ అధ్యక్షులు భూక్యా సందీప్, జిల్లా కోశాధికారి భానోత్ బాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం రమేష్ మరియు  తదితరులు డీలర్లు కలిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్కి

## సిపిఐ జిల్లా సమితి సభ్యుడిగా పర్చ రామచంద్ర రావు



**చింతకాని , పెన్ సత్తా, మార్చి 31 ప్రతినిధి :**సీపీఐ జిల్లా సమితి సభ్యుడిగా చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికీ చెందిన సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ఏన్నికయ్యారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయనను ఏన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి దండి సురేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా పర్చ రామచంద్ర రావు కు పలువురు అభినందలు తెలిపారు..

## పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహణ



**చింతకాని , పెన్ సత్తా, మార్చి 31 ప్రతినిధి.**చింతకాని మండలంలోని నాగులవంచ రైల్వే కాలనీలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్. నాగేంద్రమ్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ, గ్రామంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కల్పించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలని అన్నారు. గ్రామంలో పాఠశాలలు, దేవాలయాలు, హోటళ్లలో ఎటువంటి తక్కువ–ఎక్కువ భావాలు లేదా వివక్ష ఉన్నా వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రజలందరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉంటే సమాజం మరింత చైతన్యవంతంగా మారుతుందని తెలిపారు.అలాగే, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై సవివరంగా వివరించి,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి. రమేష్, ఆర్ఐ ఎం. ఏకవీర, జి. భాస్కరరావు (క్లస్టర్ కోఆర్డినేటర్), వై. రాములు (హెడ్ కానిస్టేబుల్), పి. శ్రీనివాసరావు (విలేజ్ అసిస్టెంట్), పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యసభలో తెలంగాణ వాణిని బలంగా వినిపించిన కేఆర్ సురేష్ రెడ్డి



**వనపర్తి జిల్లా  , పెన్ సత్తా, మార్చి 31**బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి ఆరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకోనున్న సందర్భంగా, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి మరియు బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఢిల్లీలోని వారి నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఆరేళ్లుగా సురేష్ రెడ్డి రాజ్యసభలో తెలంగాణ వాణిని బలంగా వినిపించారని కొనియాడారు.

పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం సమర్థవంతంగా పనిచేశారని ప్రశంసించారు.

## కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పెన్ సత్తా, మార్చి 31**కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు.

ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎస్పీ, శ్రీనివాస్ రావు

- చేగుంటలో 'అర్రైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు
- కంటి శిబిరాన్ని ప్రారంబించిన మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు




**చేగుంట / , పెన్ సత్తా, మార్చి 31**చేగుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం నాడు 'అర్రైవ్ అలైవ్' (ూతీతీఱజవ ాశ్రీఱజవ) రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా మూడవ విడత అవగాహన సదస్సు, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట, ఐశ్వర్య ఆప్టికల్స్ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో 98% మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల గతంలో మాసాయిపేట వద్ద జరిగిన రైలు ప్రమాదం వంటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తూ డ్రైవర్లను హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, తోటి ప్రయాణికుల భద్రతను గౌరవిస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్రమంలో డ్రైవర్లకు దృష్టి లోపాలు ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఐశ్వర్య ఐ కేర్ వైద్య సిబ్బందితో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డీఎస్పీ, రామాయంపేట సీఐ, చేగుంట ఎస్.ఐ. చైతన్య కుమార్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ పులబోయిన నాగరాజు, ట్రెజరర్ నాగేశ్వర్, జోన్ చైర్ పర్సన్ ఏ. సుఖేందర్, క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ధ్యావ లింగమూర్తి, డిసి సిహెచ్ నరసింహులు, క్లబ్ సభ్యులు, పోలీస్ అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.

- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలపై నిర్లక్ష్యం సహించబోము..
- జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పెన్ సత్తా, మార్చి 31**జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఓ జూనియర్ కళాశాల, అలాగే పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తీసుకుంటున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడం పై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు.

విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం పై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచిస్తూ, ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏఎన్ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు.

అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు.

భోజనశాల, కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు.

స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్‌ను పరిశీలించి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫార్ములు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, అవి వినియోగంలో లేకపోతే ఎందుకు ఉంచారో ప్రశ్నించారు. కేవలం అలంకారంగా ఉంచడానికేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, "విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలి. పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు, పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను అలాగే ఉంచడం సరైంది కాదు. ఇవి అలంకారానికి కాదు... వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి లేదా తొలగించాలి. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలి. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని స్పష్టం చేశారు.

ఇతనికిలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి.




- జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పెన్ సత్తా, మార్చి 31**యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు–కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.

ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు.

సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు , పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు–కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట , పెన్ సత్తా, మార్చి 31**చేగుంట మండల రైతు సేవ కేంద్రంలో మంగళవారం నాడు నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేగుంట మండల వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తూ, గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు ఎంతో ఇబ్బందులకు కలిగేవి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం, పని చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఇబ్బందులపై త్వరలోనే అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ తహసీల్దార్ శివ ప్రసాద్ , నార్సింగి తహసీల్దార్ గ్రేసీ భాయి, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ లోన్ల ఆన్లైన్ గడువు ఏప్రిల్ 8 వరకు పెంపు.

**జిల్లా కలెక్టర్ అంకిత్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పెన్ సత్తా, మార్చి 31**జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి., భద్రాద్రి కొత్తగూడెం ద్వార అమలు చేస్తున్న యస్సీ కార్యచరణ ప్రణాళిక 2025-26 పథకాల నమోదుకు దరఖాస్తు గడువును ఏప్రిల్ 8 వ తేది వరకు పొడగించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ.ఏ.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అనుసందానం తో రవాణా విభాగానికి సంబంధించి ఈ వి ద్విచక్ర వాహనాలు, త్రిచక్రాల గూడ్స్ పాసెంజర్ వాహనాలు, పశుసంవర్ధక రంగంలో పాడి పశువులు మరియు సోలార్ పంప్ సెట్ వంటి పథకాలకు అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి కల అభ్యర్థులు ఆన్లైన్ పోర్టల్ హ్ట్ట్ప్స్:7/స్త్రశీవివిఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకొని దరఖాస్తు ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని హార్డ్ కాపీని మరియు అవసరమైన పత్రాలను జత పరచి గ్రామీణ ప్రాంతాల వారు ఎంపిడిఓ కార్యాలయం లో (లేదా) పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కార్యాలయం లో సమర్పించాలని తెలియజేసారు. మరిన్ని వివరాల కొరకు 9849905990 ను సంప్రదించాలని తెలిపారు.



# సిమ్ బైండింగ్ గడువును పొడిగించే యోచనలో కేంద్రం




కేంద్రం ప్రభుత్వం వాట్సాప్, అరట్టై, టెలిగ్రాం లాంటి మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లకు తప్పనిసరి సిమ్ బైండింగ్ గడువును పొడిగించే అవకాశం ఉంది. ఈ నిబంధనను పాటించడానికి కంపెనీలకు టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీఓటీ) ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు ఇవ్వాలని అధికారులు వెల్లడించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. ప్రధానంగా కంపెనీల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన ప్రభుత్వం, ఈ మేరకు గడువు పెంపునకు సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. 2025, నవంబర్‌లో కేంద్రం ఈ నిబంధనలు ప్రకటించింది. వీటి అమలు కోసం కంపెనీలకు మూడు నెలలు(90 రోజుల) గడువు ఇచ్చింది. అయితే, ఈ నిబంధనలు అమలులో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, టెస్టింగ్, ఓఎస్ అప్‌డేట్ లాంటి సవాళ్లు ఉన్నాయని కంపెనీలు స్పష్టం చేశాయి. వీటిని పరిష్కరించి నిబంధనల అమలుకు ఇంకా సమయం కావాలని కేంద్రానికి వివరించాయి.

సిమ్ బైండింగ్ అనేది సిమ్ కార్డు ఉంటేనే వాట్సాప్, టెలిగ్రాం లాంటి యాప్స్ మొబైల్‌ఫోన్లలో పని చేసే విధానం. అంటే యూజర్ తాను వాడే ఫోన్‌లో రిజిస్టర్ చేసిన సిమ్ కార్డు ఉంటేనే ఆయా యాప్‌ల అకౌంట్లను యాక్సెస్ చేసే వీలుంటుంది. మరోవైపు, దేశంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలకు చెక్ పెడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ(ఎంహెచ్‌ఏ) 2025 ప్రారంభం నుంచి ఇప్పటివరకు 3,962 స్కైప్ ఐడీలను, 83,867 వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే, మొబైల్, నెట్‌వర్క్ భద్రతను పెంచుతూ నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) వ్యవస్థ ద్వారా గుర్తించిన 8.45 లక్షల సిమ్ కార్డులను, 2.39 లక్షల మొబైల్ ఐఎంఈఐ నంబర్లను అధికారులు బ్లాక్ చేశారు.

# అత్యంత అధ్వాన స్థితిలోకి రూపాయి

ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో రూపాయి పతనం రోజుకో నూతన రికార్డు కనిష్టాన్ని సృష్టిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ భారత చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డాలర్‌తో పోల్చితే 95 మార్క్‌ను దాటి అత్యంత అధ్వానస్థితికి పడిపోయింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో 93.62 వద్ద రూపాయి విలువ తెరుచుకుంది. ఆ తర్వాత 165 పైసలు పతనమై 95.20 కనిష్టం వద్ద నమోదయ్యింది. తుదకు 94.78 వద్ద ముగిసింది. ఆర్థిక సంవత్సరం 2025-26లో రూపాయి విలువ ఏకంగా 10 శాతం పైగా పడిపోయింది. ఫిబ్రవరిలో 90.98 వద్ద ఉన్న రూపాయి.. ప్రస్తుతం 95 స్థాయిని తాకి నూతన కనిష్టానికి పడిపోయింది.దీంతో రూపాయి పతనాన్ని అడ్డుకోవడంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీజేపీ సర్కార్ విఫలమయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భారత కరెన్సీ ఇదే స్థాయిలో పడిపోతుంటే త్వరలోనే 100 మార్కుకు చేరొచ్చని అంచనాలు పెరుగుతున్నాయి. ముడి చమురు ధర బ్యారెల్‌కు 120 డాలర్లు దాటితే రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారత దిగుమతి బిల్లులు పెరగడంతో పాటుగా భారత మార్కెట్ల నుండి విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను వెనక్కి తీసుకోవడం రూపాయిని బలహీనపరుస్తోంది. భారత కరెన్సీ పతనం ఇలాగే కొనసాగితే పెట్టుబడిదారులలో అభద్రతా భావం పెరిగి మార్కెట్లలో మరింత అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉంది. 2025-26 ఆర్థికసంవత్సరపు చివరిరోజైన సోమవారం నాడు కూడా మార్కెట్‌ను యుద్ధభయం వెంటాడింది.




ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్న వార్తలతో పాటు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో సెన్సెక్స్ 1600 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 22,350 పాయింట్లకు దిగువన నష్టపోయింది. మొత్తంమీద 9లక్షల కోట్ల ముదుపర్ల సంపద ఒక్కరోజులోనే ఆవిరైంది.

# దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ డౌన్ : అన్ని నగరాల్లోనూ తగ్గిన ఇళ్ల అమ్మకాలు





భారత రియల్ ఎస్టేట్ రంగంలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న జోరుకు బ్రేకులు పడ్డాయి. గడిచిన 18 త్రైమాసికాల్లో ఎప్పుడూ లేని విధంగా.. 2026 జనవరి-మార్చి కాలంలో దేశంలోని టాప్-9 నగరాల్లో ఇళ్ల అమ్మకాలు లక్ష యూనిట్ల కంటే దిగువకు పడిపోయాయి. ఇళ్ల అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 13 శాతం క్షీణించి 98,761 యూనిట్లకు పరిమితమయ్యాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ ప్లాట్‌ఫామ్ ప్రాప్‌ఈక్విటీ డేటా వెల్లడించింది.

**రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగమనానికి కారణాలేంటి?**

ఈ తగ్గుదల కేవలం డిమాండ్ లేకపోవడం వల్ల కాదంటున్నారు విశ్లేషకులు. ప్రధానంగా సప్లై కొరత అమ్మకాలు తగ్గటానికి కారణమని రిపోర్ట్ చెబుతోంది. కొత్త ప్రాజెక్టుల లాంచ్‌లు గతేడాదితో పోలిస్తే 19 శాతం తగ్గి 92,411 యూనిట్లకు పడిపోయాయి. అంటే కొనేవారు ఉన్నా.. మార్కెట్లోకి కొత్త ఇళ్ల ప్రాజెక్టులు రాకపోవటం వల్ల అమ్మకాలు తగ్గాయి. అయితే ఈ గందరగోళంలోనూ బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్ నగరాలు మాత్రం పాజిటివ్ గ్రోత్‌తో దూసుకుపోతున్నాయి. బెంగళూరు 17,991 యూనిట్లతో దేశంలోనే టాప్ సెల్లింగ్ మార్కెట్‌గా నిలిచింది.

**హైదరాబాద్ రియల్టీ పరిస్థితి ఏమిటి?**

భాగ్యనగరంలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉంది. హైదరాబాద్‌లో ఇళ్ల విక్రయాలు గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 16 శాతం తగ్గాయి. కొత్త లాంచ్‌ల విషయంలోనూ హైదరాబాద్ రెండంకెల వృద్ధి పతనాన్ని నమోదు చేసి రియల్టర్లకు ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా హైదరాబాద్‌లో ప్లాట్లు, ఫ్లాట్ల ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలుకు వెనుకాడుతున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత హెచ్‌ఎండీఏ అనుమతుల్లో వేగం పెరిగినప్పటికీ.. పాత స్టాక్ ఇంకా క్లియర్ కాకపోవడంతో బిల్డర్లు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడానికి వెనుకాడుతున్నారట. దీనికి తోడు ఐటీ కంపెనీల్లో హైరింగ్ తగ్గడం, లేఆఫ్స్ భయాలు హైదరాబాద్ వంటి ఐటీ హబ్‌లో ఇన్వెస్ట్ చేసేవారిని ఆలోచనలో పడేశాయి.

**భవిష్యత్తు ఎలా ఉండబోతోంది?**

ముంబై, పూణె, థానే వంటి నగరాల్లో అమ్మకాలు భారీగా పడిపోయాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో మాత్రం సప్లై 89 శాతం పెరిగింది. మొత్తం మీద భారత రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పుడు కన్సాలిడేషన్ దశలోకి ఎంటర్ అయ్యిందని అనలిస్టులు చెబుతున్నారు. అంటే ధరలు స్థిరపడి, కొత్త ప్రాజెక్టులు మార్కెట్లోకి వస్తే తప్ప మళ్లీ అమ్మకాలు పెరగవని వారు అంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న డబ్బు ఇన్వెస్ట్ చేయాలనుకునే వారు ఇప్పుడు ఆచితూచి అడుగు వేయడం అవసరమని హెచ్చరిస్తున్నారు.

# ఇరాక్‌కు కృతజ్ఞతలు: మొజ్తాబా ఖమేనీ

ఇరాన్‌పై జరిగిన దాడులకు వ్యతిరేకంగా మద్దతు ఇచ్చినందుకు ఇరాక్ ప్రజలకు, మత నాయకత్వానికి ఇరాన్ సర్వోన్నత నాయకుడు మొజ్తాబా ఖమేనీ కృతజ్ఞతలు తెలుపుతూ ఒక సందేశం పంపారు. ఈ వార్తను ఇరాన్ ప్రభుత్వ మీడియా నివేదించింది, కానీ ఆ సందేశం ఏ రూపంలో పంపబడిందో స్పష్టంగా పేర్కొనలేదు. మాజీ సర్వోన్నత నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత అధికారం చేపట్టిన మొజ్తబా హత్యకు గురయ్యారని అమెరికా ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. బాగ్దాద్‌లోని ఇరాన్ రాయబారికి, ఇరాక్‌లోని ఇస్లామిక్ సుప్రీం కౌన్సి ల్‌కు మధ్య జరిగిన సమావేశం అనంతరం ఈ సందేశం విడుదలైంది.ఇదిలా ఉండగా, మొజ్తబా ఖమేనీ ఆరోగ్యం, ఆయన బతికే ఉన్నారా లేదా అనే దానిపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు తీవ్రమవుతున్నాయి. దాడులు జరిగినప్పటి నుండి మొజ్తబా ఇంకా బహిరంగంగా కనిపించకపోవడం అనుమానాలను మరింత పెంచుతోంది. కొత్త సర్వోన్నత నాయకుడు హత్యకు గురయ్యారని లేదా విషమ పరిస్థితిలో ఉన్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొన్న ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వ మీడియా ద్వారా కేవలం లిఖితపూర్వక ప్రకటనలు మాత్రమే విడుదలవుతున్నాయి. ఫిబ్రవరి 28న జరిగిన సైనిక చర్యలో అలీ ఖమేనీ హతమయ్యారు. దేశం ఒక పెద్ద రాజకీయ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆయన కుమారుడు ఆయన వారసుడిగా బాధ్యతలు స్వీకరించారు. మార్చి 9న మొజ్తబా సుప్రీం లీడర్‌గా ఆమోదం పొందారు. మార్చి 11న జరిగిన దాడిలో ఆయన హతమయ్యారని అమెరికా వాదిస్తోంది.

## నా రాజీనామాతో బ్యాంక్ విలువ తగ్గలేదు!



తాను రాజీనామా చేసి బ్యాంక్ నుంచి బయటకు రావడంతోనే, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ క్షీణించిందనే వాదనను ఖండిస్తున్నానని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తాజా మాజీ ఛైర్మన్ అతాను చక్రవర్తి వెల్లడించారు. నైతిక విలువలు, సూత్రాల విషయంలో ఏకాభిప్రాయం లేకపోవడంతోనే రాజీనామా చేశానని తెలిపారు. 'నేను బహిరంగంగా అందుబాటులో ఉన్న విషయాలను మాత్రమే ప్రస్తావించాను. ఎవరైనా నా లేఖకు సంబంధించి 'అపవాదు' అనే పదాన్ని వాడుతుంటే, వారు నిఘంటువు చదవాల'ని వెల్లడించారు. స్వతంత్ర డైరెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి పరోక్ష ఆరోపణలు చేయకూడదని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే చెప్పిన కొద్దిరోజులకే చక్రవర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఈఓ శశిధర్ జగదీశన్‌తో ఉన్న 'అధికార పోరాటం' వల్లే తాను రాజీనామా చేశానన్న వార్త గురించీ చక్రవర్తి మాట్లాడారు. జగదీశన్ పదవీకాలాన్ని పొడిగించడాన్ని చక్రవర్తి వ్యతిరేకించినా, బోర్డులోని మెజార్టీ సభ్యులు దానికి అనుకూలంగా ఉండటం చక్రవర్తికి నచ్చలేదని ఆ వార్తలో ప్రస్తావించారు. జగదీశన్ పునఃనియామక విషయం, ఆయన పనితీరును గానీ లేదా ఏవైనా సమస్యలను గానీ పరిశీలించడానికి బోర్డు ముందుకు రాలేదని, అసలు చర్చ కూడా జరగని విషయంపై విభేదాలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు.

## ఏటీఎం వినియోగంపై పరిమితులు



కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) బుధవారం నుంచి ప్రారంభం కాబోతోంది. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ నిబంధనల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)తో పాటు, పలు బ్యాంకులు తమ ఖాతాదారుల లావాదేవీల నియమాలను సవరిస్తున్నాయి.యూపీఐతో తీసుకున్నా: ఇప్పటివరకూ ఏటీఎంలలో కార్డు లేకుండా, యూపీఐ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నగదు ఉపసంహరించుకునే వెసులుబాటును వినియోగదారులు ఉచితంగా లేదా అదనపు లావాదేవీగా వాడుకునే వారు. ఏప్రిల్ 1 నుంచి దీనికి అడ్డుకట్ట పడనుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా పలు బ్యాంకులు ఇకపై ఏటీఎంలలో చేసే యూపీఐ ఆధారిత నగదు ఉపసంహరణలనూ, నెలవారీ ఉచిత ఏటీఎం లావాదేవీలుగానే పరిగణించనున్నాయి. ఉచిత లావాదేవీల పరిమితి ముగిశాక.. యూపీఐ ద్వారా చేసే ప్రతి ఉపసంహరణపైనా రూ.23తో పాటు అదనంగా పన్నులు చెల్లించాల్సిందే. ఎంపిక చేసిన డెబిట్ కార్డులపై రోజువారీ ఏటీఎం నగదు ఉపసంహరణ పరిమితులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ సగానికి తగ్గించింది. చాలా కార్డులకు రోజువారీ పరిమితిని రూ.1,00,000 నుంచి రూ.50,000 చేసింది. బంధన్ బ్యాంక్ ఖాతాదారులు తమ సొంత ఏటీఎంలలో నెలకు 5 సార్లు ఉచిత ఆర్థిక లావాదేవీలు చేసుకోవచ్చు. ఇతర బ్యాంకుల ఏటీఎంలను వాడితే మెట్రో నగరాల్లో 3 లావాదేవీలు మాత్రమే ఉచితం. పరిమితి దాటితే, ప్రతి లావాదేవీకి రూ.10 రుసుము పడుతుంది.

## భెల్‌కు రూ.13,500 కోట్ల భారీ ప్రాజెక్ట్




విద్యుత్ ఉత్పత్తి ఉపకరణాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు తెలంగాణలో భారీ ప్రాజెక్టు దక్కింది. పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న 3ఇ800 మెగావాట్ల సామర్థ్యం గల స్టేజ్2 సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ఎన్‌టిపిసి లిమిటెడ్ నుండి సుమారు రూ.13,500 కోట్ల భారీ ఆర్డర్‌ను పొందింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నోటిఫికేషన్ ఆఫ్ అవార్డ్ (ఎఒఎ)ను మార్చి 29న అందుకుంది. ఈ వివరాలను సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించారు. ఈ కాంట్రాక్టులో భాగంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్ (బిటిజి)ల రూపకల్పన, తయారీ, సరఫరా, స్థాపనతో పాటు సివిల్, స్ట్రక్చరల్ పనులను కూడా భెల్ చేపట్టనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అవార్డు అందిన తేదీ నుండి 62 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది.

## మెరిసిన పసిడి.. వెలవెలబోయిన వెండి

పసిడి ప్రియులు, కొనుగోలుదారులకు బంగారం ధర షాకిచ్చింది. మంగళవారం ఉదయం బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1030 పెరిగి రూ.1,49,290కి చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.950 పెరిగి రూ.1,36,850కి చేరింది. మున్ముందు పెళ్లిళ్లు చేసుకునే జంటలు బంగారం కొనుగోలు చేయాలంటే కాస్త ఎక్కువ ఖర్చు చేయాల్సిన పరిస్థితే నెలకొంది. కాగా.. వెండి ధర మాత్రం కాస్త రిలీఫ్ ఇచ్చింది. కిలో వెండిపై రూ.5000 తగ్గింది. ప్రస్తుతం వెండి ధర రూ.2,50,000గా ఉంది. సాధారణంగా డాలర్ పెరిగితే బంగారం తగ్గాలి, కానీ ఈరోజు (మార్చి 31, 2026) పరిస్థితి వేరుగా ఉంది. నిన్న డాలర్ విలువ 95 రూపాయలకు పైగానే ట్రేడ్ అయిన విషయం తెలిసిందే. ఈరోజు బంగారం ధర తగ్గుతుందని భావించిన వారికి షాక్ తగిలినట్లైంది. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో (ముఖ్యంగా అమెరికా-ఇరాన్ మధ్య) నెలకొన్న యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలు పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా

# ఎడిటోరియల్

## వారికి మానవ హక్కులు లేవా?

ఆటిజం అనేది జీవితాంతం ఉండే ఒక నాడీ సంబంధిత రుగ్మత. పిల్లల్లో మొదటి మూడేళ్ల లోపు ఆటిజం సంభవిస్తుంది. ఈ సమస్యతో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకోవడం చాలా క్లిష్టమైన అంశం. సామాజిక భద్రతతో పాటు పిల్లలకు భద్రత, గౌరవం, సమాన అవకాశాలను కల్పించడం తల్లిదండ్రులకు చాలా కష్టంతో కూడుకున్న విషయం. ఆటిజంను 'ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్' అని పిలుస్తారు. మొదటగా పిల్లలు సాధారణంగానే కనిపిస్తున్నప్పటికీ క్రమేణా సామాజిక, భాషా నైపుణ్యాలను కోల్పోవడం వలన ఈ వ్యాధి లక్షణాలు తీవ్రంగా మారతాయి. 18 నెలల వయస్సు ఉన్నప్పుడు పిల్లల్లో కనిపిస్తున్న లోపాలను గుర్తించడం జరుగుతుంది. ఆటిజం వేగంగా విస్తరిస్తుంది. ఆటిజం కలిగిన పిల్లల సామర్థ్యాలు, అవసరాలు మారుతూ కాలక్రమేణా పెరుగుతాయి. ఈ రుగ్మత కలిగిన వారిలో కొద్దిమంది స్వతంత్రంగా జీవించగలు గుతున్నప్పటికీ మరి కొంతమంది తీవ్రమైన వైకల్యానికి గురవుతారు. ఆటిజం చదువుతోపాటు ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపుతుంది. పర్యావరణంలో వస్తున్న మార్పులు ఆటిజం కలిగిన చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అనేక అధ్యయన నివేదికలు వెల్లడిస్తున్నాయి. తల్లిదండ్రులు తక్కువ వయస్సు కలిగి ఉండడం, గర్భధారణ సమయంలో వాయు కాలుష్యానికి గురికావడం, నెలలు నిండక ముందే పిల్లలు పుట్టడం, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వంటివి ఆటిజం పెరుగుదలకు కారణమవుతున్నాయి.


ప్రపంచ జనాభాలో 1 శాతం మందికి ఆటిజం రుగ్మత ఉంది. 2023లో యునైటెడ్ స్టేట్స్ లోని ప్రతి 36 మంది పిల్లల్లో 1 శాతం మంది ఆటిజంతో బాధపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2000 సంవత్సరం నుండి 2023 నాటికి 178 శాతానికి పెరిగింది. గత పదేళ్ల కాలంలో 7,07,000 నుండి 1,11,6000 మందికి పాఠశాలల్లో ఆటిజం రుగ్మతకు అవసరమైన సేవలు లభించడం లేదు. ఆటిజం కలిగిన పెద్దల్లో 75 శాతం మందికి ఉపాధి లభించడం లేదు. 25 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుల్లో 50 శాతం మంది ఉద్యోగం చేయలేకపోతున్నారు. ఆటిజం కలిగిన వారిలో 40 శాతం మంది శబ్దం వినలేక పోతున్నారు. 78 శాతం మంది పిల్లలు మరొక మానసిక ఆరోగ్య రుగ్మత కలిగి ఉంటున్నారు. 80 శాతం మంది ఆటిజం కలిగిన పిల్లలు నడవలేకపోతున్నారు. రాయలేకపోతున్నారు. మన దేశంలో ప్రస్తుతం 1 కోటి 80 లక్షల మంది ఆటిజంతో బాధపడుతున్నారని అంచనా. దేశంలో ప్రతి 66 మంది పిల్లలలో ఒకరికి ఆటిజం సమస్య ఉంది. ఆటిజం సమస్య కలిగిన పిల్లల్లో 40 శాతం మంది పిల్లలు మాట్లాడలేకపోతున్నారు. ఆటిజం అమ్మాయిల కంటే అబ్బాయిల్లో 4 రెట్లు ఎక్కువగా నిర్ధారణ అవుతున్నదని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఆటిజం ఉన్న పెద్దల్లో 40 శాతం మంది జీతం పొందే ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. ఈ సమస్య వున్న వారిలో మూడింట ఒక వంతు మందికి ఆందోళన ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ఆటిజంను కూడా అంగవైకల్యంగా గుర్తించింది. కానీ నేటికీ వారికి వైకల్య ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదు. ఆటిజం, సెరిబ్రల్ పాల్సి, మానసిక వికలాంగుల సంక్షేమం కోసం నేషనల్ ట్రస్ట్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. ఈ రుగ్మత కలిగిన వారికి ప్రత్యేక పాఠశాలలు, సౌకర్యాలు కల్పించాలి. ఆటిజం సమస్య కలిగిన పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలి. పుట్టిన పిల్లల్లో శారీరక, మానసిక వైకల్యాల లోపాలను గుర్తించి వాటిని నివారించడానికి ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆటిజం ఉన్న వారితో సహా ప్రజలందరికీ అత్యున్నత స్థాయి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందే హక్కు ఉంది. అయినప్పటికీ, ఆటిజం ఉన్న వారు తరచుగా వివక్షకు గురవుతారు. మరీ ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, విద్యకు సంబంధించి సమాన అవకాశాలను అన్యాయంగా నిరాకరించడం జరుగుతున్నది. ఆటిజం ఉన్నవారికి సాధారణ జనాభాకు ఉండే ఆరోగ్య సమస్యలే ఉంటాయి. అయితే, వీరికి అదనంగా, ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవసరాలు ఉండవచ్చు. సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి ప్రవర్తనాపరమైన కారణాల వల్ల, వారు దీర్ఘకాలిక అంటువ్యాధులు, వ్యాధుల బారిన పడటానికి అవకాశం ఎక్కువ. అలాగే వారు హింసకు గురయ్యే, గాయాలపాలయ్యే ప్రమాదం కూడా ఎక్కువ. ఆటిజం ఉన్నవారు అకాల మరణం చెందే అవకాశం అధికం. సాధారణ జనాభాతో పోలిస్తే ఆటిజం ఉన్నవారిలో ఆరోగ్య సంరక్షణ అవసరాల రేటు ఎక్కువగా ఉంది. మానవతా అత్యవసర పరిస్థితులలో కూడా వారు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఆరోగ్య సంరక్షణ చూసేవారికి ఆటిజం గురించి సరైన అవగాహన లేకపోవడం ఒక సాధారణ అడ్డంకిగా ఏర్పడుతున్నది. ఆటిజంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి తల్లిదండ్రులలో, సమాజంలో దీనిపట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# కొర్రలతో ఇలా చేస్తే డయాబెటిస్ ఖతమే




కొర్రలు (ఫాక్స్‌టైల్ మిల్లెట్) ఐదు సిరిధాన్యాలలో పోషకాహార సమతుల్యతలో ముందుంటుంది. లేత పసుపు రంగులో ఉండే ఈ మిల్లెట్‌లో 8% ఫైబర్ ఉంటుంది. నరాల సంబంధిత సమస్యలైన ఫిట్స్, సయాటికా, పార్కిన్సన్స్, ఆల్జైమర్స్, చిన్నపిల్లల్లో బెడ్ వెట్టింగ్, కీళ్ల సంబంధిత సమస్యలైన ఆస్టియోఆర్థరైటిస్ వంటివాటికి కొర్రలు ఎక్కువ ప్రమాణంలో వాడటం మంచిదని డైటీషియన్లు చెబుతున్నారు.. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోంది.. షుగర్, అధిక బరువు సహా.. ఎన్నో సమస్యలు వెంటాడుతున్న ఇలాంటి పరిస్థితుల్లో శరీరానికి మేలు చేసే చిరుధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. అలాంటి చిరుధాన్యాలలో కొర్రలు ఒకటి.. ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు పుష్కలంగా ఉండే కొర్రలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.. ఇవి మధుమేహం నియంత్రణకు, బరువు తగ్గడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.. అంతేకాకుండా నరాలకు బలాన్ని ఇచ్చి, రక్తహీనతను తగ్గిస్తాయి. డైటీషియన్ల ప్రకారం.. కొర్రలు, ఆంగ్లంలో ఫాక్స్‌టైల్ మిల్లెట్ లేదా ఇటాలియన్ మిల్లెట్ అని పిలిచే.. ఈ అద్భుతమైన సిరిధాన్యం.. దాని విశేషమైన పోషక విలువలతో ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. లేత పసుపు రంగులో ఉండే ఈ మిల్లెట్‌ను గుర్తించడం సులభం. దీనిలో దాదాపు 8% ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరుకు తోడ్పడటమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఐదు సిరిధాన్యాలలో కొర్రలు అత్యంత సమతుల్యమైన పోషకాలను అందిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. కొర్రలు ముఖ్యంగా రెండు ప్రధాన రకాల ఆరోగ్య సమస్యలకు మంచి పరిష్కారంగా సూచిస్తారు.. నరాల సంబంధిత, కీళ్ల సంబంధిత రోగాలు. నరాల వ్యవస్థ పనితీరు మెరుగుపరచడంలో కొర్రలు సహాయపడతాయి. ఫిట్స్ (ఎపిలెప్సీ), సయాటికా, వణుకు (ట్రెమర్స్), నడకలో సమస్యలు వంటి వాటికి కొర్రలు ఆహారంలో భాగం చేయడం మంచిదని సూచించబడింది. పార్కిన్సన్స్, ఆల్జైమర్స్ వంటి దీర్ఘకాలిక నరాల క్షీణత సంబంధిత వ్యాధులకు కూడా కొర్రలు ప్రయోజనకరంగా ఉంటాయి. సయాటికా గురించి మరింత వివరించాలంటే, వెన్నెముకలోని రెండు వెర్టిబ్రల్ ఎముకల మధ్య డిస్క్ స్పేస్ సన్నగా మారినప్పుడు నరాలు ఒత్తిడికి గురై నొప్పి కలుగుతుంది. దీనినే సయాటికా అంటారు. చిన్నపిల్లలలో తరచుగా కనిపించే బెడ్ వెట్టింగ్ సమస్యకు, అలాగే జ్వరం తీవ్రంగా ఉన్నప్పుడు వచ్చే ఫిట్స్‌కు కూడా కొర్రలను అధిక ప్రమాణంలో వాడాలని సూచిస్తారు. కీళ్ల ఆరోగ్యానికి కూడా కొర్రలు ఎంతో మేలు చేస్తాయి. ఆస్టియోఆర్థరైటిస్, ఇతర అన్ని రకాల ఆర్థరైటిస్ సమస్యలు, కీళ్ల నొప్పి, వాపు వంటి వాటికి కొర్రలు సమర్థవంతమైన ఆహారంగా పరిగణిస్తారు. కొర్రలలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడవచ్చు. అయితే, కేవలం కొర్రలను మాత్రమే కాకుండా, అన్ని సిరిధాన్యాలను సమతుల్య పద్ధతిలో ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం. ఒకే రకమైన మిల్లెట్‌ను మాత్రమే వాడటం అంత మంచిది కాదని, వారంలో వివిధ రకాల సిరిధాన్యాలను ప్లాన్ చేసుకోవడం వల్ల అన్ని పోషకాలు లభిస్తాయని నిపుణులు సూచిస్తారు. తద్వారా, మీ ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా సరైన ఆహార ప్రణాళికను మీరే రూపొందించుకోవచ్చు. కొర్రలు ఒక అద్భుతమైన ఆహారంగా పరిగణించబడి, నరాలు, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని డైటీషియన్లు చెబుతున్నారు.

# పంటి నొప్పికి చిట్కాలు..



దంత ఆరోగ్యం అనేది మన మొత్తం శరీర ఆరోగ్యానికి పునాది వంటిది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది దంత సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే.. ఖరీదైన చికిత్సలు కాకుండా, రోజువారీ అలవాట్లలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఓ మనిషి పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే అతని శరీరంలో ఉన్న అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి. వాటిలో ఏది ఒక్కటి సరిగ్గా పనిచేయకపోయినా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. మన తినే ఆహారాన్ని మెత్తగా చేసి కడుపులోకి పంపడంలో మన దంతాలు ఎంతో కీలకంగా పనిచేస్తాయి. కానీ ప్రస్తుతం చాలా మంది ఈ దంత సమస్యలతో బాధపడుతున్నారు. ప్రపంచంలో అత్యధికంగా ప్రజలను వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో ఈ సమస్యలు మొదటి స్థానం ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.7 బిలియన్ల మంది దంత సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చాలామంది పంటి నొప్పి లేదా చిగుళ్ల వాపు వచ్చినప్పుడే డాక్టర్ దగ్గరకు వెళ్తుంటారు. కానీ, దంత సమస్యలు రాకముందే నివారించడం లేదా ప్రారంభ దశలోనే గుర్తించి వాటికి చికిత్స తీసుకోవడం ఉత్తమని వైద్యులు సూచిస్తున్నారు. అయితే మీ దంతాలు ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ నాలుగు సూత్రాలు పాటిస్తే సరిపోతుంది అని నిపుణులు అంటున్నారు. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఖరీదైన చికిత్సల కంటే, రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ఆహారపు అలవాట్లు : చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, స్నాక్స్‌ను తగ్గించాలి. ఇవి పళ్లపై బ్యాక్టీరియా పెరగడానికి కారణమవుతాయి. దురలవాట్లకు దూరం: పొగాకు మరియు మద్యం సేవించడం వల్ల దంతాలు, చిగుళ్లే కాకుండా, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీటిని పూర్తిగా వదిలేయడమే మేలు. పౌష్టికాహారం: పండ్లు మరియు తాజా కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాలకు అవసరమైన పోషకాలు అందుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటేనే.. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. మీ దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయకండి. చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద అనారోగ్య సమస్యలను అరికట్టవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు.

# పుచ్చకాయలు అసలైనవే కొంటున్నామా?



ప్రస్తుతం కల్తీ సమస్య అన్ని ఆహార పదార్థాలను ప్రభావితం చేస్తోంది. వేసవిలో వచ్చే పుచ్చకాయలు సైతం కల్తీకి గురవుతున్నాయి. ఈ పండు లోపల ఎర్రగా కనిపించడానికి కొంతమంది వ్యాపారులు ఇంజెక్షన్లు వాడుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ పుచ్చకాయలు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, పుచ్చకాయ కొనేటప్పుడు అది సహజమైనదా? లేక కల్తీదా? దాన్ని ఎలా గుర్తించాలో ఇక్కడ తెలుసుకుందాం. వేడి నుండి ఉపశమనం కలిగించే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇందులో నీటి శాతం అధికంగా ఉండటంతో పాటు, ఫైబర్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు కూడా దండిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. కొందరు వ్యాపారులు పుచ్చకాయలు త్వరగా పండటానికి లోపల ఎర్రగా కనిపించడానికి ఇంజెక్షన్లు వాడుతున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే పుచ్చకాయ కొనుగోలు చేసేటప్పుడు అది సహజమైనదో లేక కల్తీదో గుర్తించడంలో మీకు సహాయపడటానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఊూూంఎ) కొన్ని సులభమైన సూచనలు జారీ చేసింది.

మార్కెట్లో పుచ్చకాయ కొనేటప్పుడు ముందుగా ఒక చిన్న ముక్క కోయమని అడగండి. ఆ తర్వాత కొంచెం దూది ఉండ లేదా టిష్యూ పేపర్ తీసుకుని ఆ ముక్క లోపలి భాగాన్ని మెల్లగా రుద్దండి. దూది లేదా టిష్యూ పేపర్‌ను రుద్దిన తర్వాత అది ఎర్రగా మారితే ఆ పుచ్చకాయ కల్తీ అయినట్లుగా భావించాలి. పుచ్చకాయ ఎర్రగా కనిపించేలా చేయడానికి దానికి "ఎరిథ్రోసిన్" అనే రసాయనాన్ని కలుపుతారు. ఈ రసాయనం ఉన్న పుచ్చకాయను తినడం ఆరోగ్యానికి తీవ్రహానికరం. అదే టిష్యూ పేపర్ రంగు మారకపోతే, పుచ్చకాయను సహజమైనదిగా పరిగణించవచ్చు. మామిడి పండ్ల మాదిరిగానే కొంతమంది వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండించడానికి కార్బైడ్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తారు. ఈ రసాయనంతో పండించిన పుచ్చకాయలపైన పసుపు మచ్చలు కనిపిస్తాయి. ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి మంచివి కావని నిపుణులు హెచ్చరించారు. పుచ్చకాయలపై పసుపు మచ్చలు కనిపిస్తే తినే ముందు వాటిని ఉప్పు నీటితో బాగా కడగాలి. పుచ్చకాయ కొనే ముందు, దాని పైభాగాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. పండు మీద చిన్న చిన్న రంధ్రాలు కనిపిస్తే, అలాంటి పుచ్చకాయను కొనకపోవడమే మంచిది. ఎందుకంటే ఆ రంధ్రాలు ఇంజెక్షన్ గుర్తులు అయి ఉండవచ్చు.

# ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై పంజాబ్ కింగ్స్ గెలుపు

## ఒంటిచేత్తో జట్టును గెలిపించిన కూపర్ కనోలీ

## 44 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 72 పరుగులు చేసిన కనోలీ

## 163 పరుగుల లక్ష్య ఛేదనలో తడబడ్డా నిలిచిన పంజాబ్

## గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణకు మూడు వికెట్లు



ఐపీఎల్ 2026 నాలుగో మ్యాచ్‌లో- గుజరాత్ టైటాన్స్ తో పంజాబ్ కింగ్స్ పోటీ పడింది. న్యూ చండీఘడ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచులో పంజాబ్ జట్టు 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన పంజాబ్ బౌలింగ్ తీసుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ పరుగులు చేసేందుకు తీవ్రంగా శ్రమించింది. 37 పరుగులు వద్ద సాయి సుదర్శన్ (13), 76 రన్స్ వద్ద గిల్ (39) ఔట్ కావడంతో గుజరాత్ ఇబ్బందుల్లో పడింది. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన జోస్ బట్లర్, గ్లెన్ ఫిలిప్స్ కాసేపు బ్యాట్ పరుగులు రాబట్టిన భారీ స్కోర్ గా మలచడంలో విఫలమయ్యారు. బట్లర్, ఫిలిప్స్ వెంటవెంటనే పెవిలియన్ కి చేరడంతో 6 వికెట్ల నష్టానికి కేవలం 162 పరుగులు మాత్రమే చేసింది.

ఇక 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ జట్టు ఓపెనర్ ప్రియాంష్ ఆర్య తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 7 పరుగులు మాత్రమే చేసి కగిసో రబాడ బౌలింగ్ లో అశోక్ శర్మకి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (24 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులతో 37 పరుగులు)తో రషీద్ ఖాన్ బౌలింగ్ లో భారీ షాట్ ఆడబోయి ప్రసిద్ కృష్ణకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కి వెళ్లిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చినకూపర్ కొన్నోలీ ( 44 బంతుల్లో 5 ఫోర్లు 5 సిక్సులతో 72 పరుగులు ) అద్భుతమైన హాఫ్ సెంచరీతో జట్టుకి విజయాన్ని అందించాడు.

ఈ మ్యాచులో చిన్న గందరగోళం ఏర్పడింది. రషీద్ ఖాన్ వేసి11. 5 బంతికి కూపర్ కానలీ కొట్టిన బంతి సరిగ్గా శ్రేయస్ అయ్యర్ కుడి చేతి మణికట్టుకు తగిలింది. దీంతో గ్రౌండ్ లోనే అతడు గిలగిల కొట్టుకోవడంతో.. ప్రేక్షకులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. దీంతో అతడిని ఫిజియో పరీక్షించిన తర్వాత గాయపడిన ప్రదేశంపై ఐస్ ప్యాక్ పెట్టడంతో తిరిగి బ్యాటింగ్ ప్రారంభించిన అయ్యర్ (18) కాసేపటికే ప్రసిద్ కృష్ణ బౌలింగ్ లో వాషింగ్టన్ సుందర్ కి క్యాచ్ ఇచ్చి డగౌట్ కి వెళ్లిపోయాడు.శ్రేయస్ అయ్యర్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన నెహాల్ వధేరా (3), శశంక్ సింగ్ (4), మార్కస్ స్టోయినిస్ (0), మార్కో యాన్సెన్ (9) ఘోరంగా విఫలం అయ్యారు. చివర్లో కూపర్ కొన్నోలికి తోడుగా జేవియర్ బార్ట్‌లెట్ ( 5 బంతుల్లో 1 సిక్సుతో 11 పరుగులు) చెలరేగాడంతోనే చివరకి విజయం పంజబ్ కింగ్స్ జట్టునే వరించింది. ఇక గుజరాత్ టైటాన్స్ తరపున ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన ప్రసిద్ కృష్ణ ఈ మ్యాచులో తన ఇంపాక్ట్ చూపించాడు 4 ఓవర్లు వేసి 29 పరుగులు ఇచ్చి కీలకమైన మూడు వికెట్లు తీసుకోగా, వాషింగ్టన్ సుందర్, రషీద్ ఖాన్, కగిసో రబాడా, అశోక్ శర్మ తలో వికెట్ పడగొట్టారు.

# పంత్‌పై ఒత్తిడి.. ఎల్ఎస్‌జీ కెప్టెన్‌కి ఈ సీజన్ సవాలే



లఖ్‌నవూ: లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 2026 ఐపీఎల్‌లో టైటిల్ వేటకు సిద్ధమైంది. ఈ సీజన్‌లో తన తొలి మ్యాచ్‌లో బుధవారం దిల్లీ క్యాపిటల్స్‌ను ఢీకొంటుంది. లఖ్‌నవూ కెప్టెన్ రిషబ్ పంత్‌కు ఈ సీజన్ సవాలే. అతడు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడు. ఎల్ఎస్‌జీ తరఫున తన తొలి సీజన్‌లో నిరుడు పంత్ కెప్టెన్‌గా, ప్రధాన బ్యాటర్‌గా రాణించలేకపోయాడు. కీలక ఆటగాళ్లు, ముఖ్యంగా ఫాస్ట్‌బౌలర్లు గాయాల బారిన పడడం అతడి పనిని మరింత క్లిష్టంగా మార్చింది. ఈసారి పంత్‌కు పూర్తి ఫిట్‌గా ఉన్న జట్టు అందుబాటులో ఉంది. పేస్ బౌలర్లు షమి, నోకియాల చేరికతో లఖ్‌నవూ మరింత బలోపేతమైంది. గాయాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్న యువ ఫాస్ట్‌బౌలర్ మయాంక్ యాదవ్.. గత ఏడాది కాలంలో తన ఫిట్‌పెస్‌ను మెరుగుపర్చుకోవడానికి చాలా శ్రమించాడు. తమ నమ్మకాన్ని అతడు నిలబెడతాడని ఎల్ఎస్‌జీ ఆశిస్తోంది. పేసర్ మోసిన్ ఖాన్ కూడా గాయం నుంచి కోలుకుని పునరాగమనం చేస్తున్నాడు. మిస్టరీ స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఈసారి మరింత సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నాడు. బౌలింగ్ విభాగంతో పోలిస్తే ఎల్ఎస్‌జీ బ్యాటింగ్ మరింత స్థిరంగా కనిపిస్తోంది. మిచెల్ మార్ష్, మార్‌క్రమ్, పూరన్, పంత్, ఇంగ్లిస్‌లతో లైనప్ బలంగా ఉంది.

మరోవైపు దిల్లీకి కూడా ఈ సీజన్‌లో ఇదే తొలి మ్యాచ్. రాహుల్, నిశాంక, స్టబ్స్, అక్షర్, మిల్లర్, అశుతోష్ శర్మలతో ఆ జట్టు బ్యాటింగ్ కూడా బలంగానే ఉంది. తొలి కొన్ని మ్యాచ్‌లకు కీలక పేసర్ స్టార్క్ దూరం కావడం ప్రతికూలాంశమే అయినా.. అకిబ్ నబి, నటరాజన్, చమీర, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ వంటి బౌలర్లతో దిల్లీ బౌలింగ్ పదునుగానే ఉంది. ఇప్పటివరకు లఖ్‌నవూతో తలపడ్డ నాలుగు మ్యాచ్‌ల్లోనూ దిల్లీ గెలవడం విశేషం.

# హాంకాంగ్‌పై భారత్ విజయం



కోచి: ఏఎఫ్‌సీ ఆసియాకప్ క్వాలిఫియర్‌లో తన ఆఖరి మ్యాచ్‌లో భారత్ 2-1తో హాంకాంగ్‌పై విజయం సాధించింది. ర్యాన్ విలియమ్స్ భారత్ తరఫున తన అరంగేట్రంలో గోల్ కొట్టాడు. అతడు నాలుగో నిమిషంలోనే గోల్ చేసి జట్టును ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. భారత్ తరఫున నమోదైన మరో గోల్‌ను ఆకాశ్ మిశ్రా (50వ) కొట్టాడు. హాంకాంగ్ జట్టులో ఎవర్టన్ కమార్గో (65వ) స్కోర్ చేశాడు. ర్యాన్ విలియమ్స్ ఆస్ట్రేలియాలో జన్మించాడు. 2019లో ఓ స్నేహపూర్వక మ్యాచ్ ఆడేందుకు ఆస్ట్రేలియాకు ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా పౌరసత్వాన్ని వదులుకుని 2025లో భారత పౌరుడయ్యాడు.

# ‘సర్దార్ 2’ తెలివైన పని..అంచనాలు పీక్స్ లో!





ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో స్పై థ్రిల్లర్ సినిమాల హవా నడుస్తోంది. -ధురంధర్- రిలీజ్ అయిన దగ్గర నుంచి -ధురంధర్ 2- రిలీజ్ పై ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసారు. ఈ మధ్య కాలంలో ఏ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు అంతగా ఎదురు చూసింది లేదు. -ధురంధర్- రిలీజ్ పైనే సర్వత్రా చర్చ జరిగింది. ఆ రకంగా ధురంధర్ అనే స్పై సినిమా ప్రేక్షకుల్లో ఎంత బలమైన ప్రభావాన్ని చూపించిదన్నది అంచనా వేయొచ్చు. ఇటీవలే రిలీజ్అయిన -ధురంధర్ ది రివేజ్- ఎంత పెద్ద విజయాన్ని నమోదు చేసిందో తెలిసిందే. దీంతో స్పై సినిమాల గ్రాఫ్ అంతకంతకు మార్కెట్ లో పెరిగింది. ఒకప్పుడు స్పై సినిమాలంటే కేవలం బాలీవుడ్ మార్కెట్ కే పరిమితమయ్యేవి. కానీ నేడు సీన్ మారింది. పాన్ ఇండియాలో స్పై కథకు ప్రేక్షకులకు అంతే కనెక్ట్ అవుతున్నారు. -ధురంధర్ 2- 1000 కోట్ల క్లబ్ లో వారం వ్యవధిలో చేరడమే అందుకు ఉదాహరణ. గూఢచారి వ్యవస్థ, దేశభక్తి ,హై-వోల్టేజ్ యాక్షన్ అంశాలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సానుకూల వాతావరణం ఇప్పుడు కోలీవుడ్ స్టార్ కార్తీ నటిస్తోన్న -సర్దార్ 2- చిత్రానికి కొండంత అండగా నిలవబోతోంది. ఇది నిజంగా చిత్ర యూనిట్ తీసుకున్న అత్యంత తెలివైన నిర్ణయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో -సర్దార్- మొదటి భాగం విడుదలైనప్పుడు తమిళంలో మంచి విజయం సాధించినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అప్పట్లో స్పై సినిమాలపై ప్రేక్షకులకు ఉన్న అవగాహన , ఆసక్తి పరిమితంగా ఉండటమే అందుకు కారణం. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. -ధురందర్- సిరీస్ తర్వాత స్పై స్టోరీలలోని లోతును, ఆ ఉత్కంఠను తెలుగు జనాలు బాగా ఓన్ చేసుకుంటున్నారు. ఈ క్రేజ్ -సర్దార్ 2- అంచనాలను అప్పుడే పీక్స్‌కు తీసుకెళ్లింది. దర్శకుడు పి.ఎస్. మిత్రన్ -సర్దార్ 2-ను మొదటి భాగం కంటే రెట్టింపు బడ్జెట్ భారీ యాక్షన్ సన్నివేశాలతో తెరకెక్కిస్తున్నారు. -గూఢచారి-గా కార్తీ పర్ఫార్మెన్స్ ఈసారి మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సమాచారం. -ధురందర్ 2- విజయం అందించిన ఊపుతో? తెలుగు పంపిణీదారులు కూడా -సర్దార్ 2- రైట్స్ కోసం భారీగా పోటీ పడుతున్నట్లు సమాచారం. స్పై జోనర్‌కు ఇప్పుడున్న డిమాండ్‌ను బట్టి చూస్తే? ఈ సినిమాకు తెలుగులో భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే కొన్నాళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో స్పై సినిమాల హవానే నడుస్తుంది. ప్రేక్షకులు ఇంటెలిజెన్స్ ఆపరేషన్లు , అంతర్జాతీయ కుట్రల నేపథ్యంలో సాగే కథలను ఇష్టపడుతున్నారు. ఐరన్ వేడిగా ఉన్నప్పుడే దెబ్బ కొట్టాలన్న సామెతలా స్పై సినిమాల ఫీవర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఈ జానర్ చిత్రాలను చేసి కాసులు చేసుకోవచ్చు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com